# చలిలో "శ్రీ" నాథుడు

ఒక చల్లని రాత్రి. తొలి జాము ఇంకా ముగియ లేదు. మాఘ్య చంద్రుడు కమ్మని వెన్నెల తన కిరణాలతో చిమ్ముతున్నాడు. చలి చలి గాలులు మంద మందంగా వీస్తున్నాయి. రెడ్డి రాజులు ప్రీతిగా ఇచ్చిన కాశ్మీరు సేలువా భుజం మీద వేలాడుతుండగా, పావు కోళ్ళు టకటకలు బరాబరులు చేస్తూవుండగా, వెంట ఆంతరంగిక శిష్యుడు చెన్నమ రాజు తోడురాగా వాడ వీధిలో నడుస్తున్నాడు శ్రీనాథకవిసార్వభౌముడు.

ఓ ఇంటికోసం ఓ ఇంతికోసం వెతుతున్నాడు. మలుపు తిరిగితే మరుని చేబంతి మరులదొంతి... మదవతి మాణిక్యం ఇల్లు. అంతలో చూసి ఎగసివస్తోన్న ఉత్సాహాన్ని ఉద్రేకాన్ని నియంత్రించుకుంటూ అన్నాడు.

గుబ్బల గుమ్మ లే చిగురు బొమ్మ సువర్ణపు గీలు బొమ్మబల్
గబ్బి మిటారి చూపులది.... దానికి నేల యొక్కనిన్
బెబ్బులి నంట గట్టితివి పెద్దవు నిన్ననరాదు గానిదా
నబ్బ ! పయోజ గర్భ మగనాలికి ఇంత విలాస మేటికిన్

మంత్రోపదేశంలా గురువుగారు చెప్పిన ఆ పద్యం విని ఆ సొగసు కత్తెమ చూశాడు శిష్యుడు. నిజమే ! ఆమె వయసుల సొంపు తెలిపే సోయగాలు ఇలా వున్నాయి. ఆ పక్కనే యముని వాహనం లాంటి మగడు ! అడవి కాచిన ఆ అందాన్ని చూసిన రసిక సార్వ భౌముడి గుండె కదిలి కవిత్వం వచ్చింది.

సిట్టూరస్తు వరో అడుగు వేశారు ఇద్దరూ ! అక్కడ అరుగు ముందు నిలబడి చేయి కడుకుంటున్న వ్యక్తిని చూడగానే పక పక నవ్వాడు శ్రీనాథుడు.

'బావా! బాగున్నావా?'

''ఆహా సుష్టుగా భోంచేసే కార్యక్రమం ఇప్పుడే పూర్తయింది. మీరు నగర సంచారం బయలుదేరి ''వీధి'' ''వీధి'' తిరుగుతున్నట్టున్నారు—!

''చెన్నమ రాజా—!''

'వింటున్నా నండీ—'

''చెన్నా! మా రామయ్య బావగురించి నువ్వెప్పుడూ వినలేదు కదూ -

గ్రామము చేతనుండి పరికల్పిత ధాన్యము నింటనుండి శ్రీ

రామ కటాక్ష వీక్షణ పరం పరచే గడతేరె గాక మా

రామయ ''బావ'' (మంత్రి) భోజన పరాక్రమ మేమని చెప్పవచ్చునా

స్వామి యెరుంగు తత్కబళ చాతురి తాళఫల ప్రమాణమున్

ఇంతింత ముద్దలు చేస్తూ గుటుకు గుటుకూ మింగుతూ వుంటే చూడ ముచ్చటగా వుంటుంది.

'విన వేడుకగా వుంది బావా! నిజం! నాన్నగారు సంపాదించిన గ్రామ కరణీకమూ, ముక్కారు పండే వరిపొలాలు, ఆ రాముని దయవుంది కాబట్టే కడుపులో చల్ల కదలకుండా సుఖంగా జీవిస్తున్నారు-' అన్నాడు రామయ్య -

వస్తామంటూ శిష్య సమేతంగా కదిలి మరో నాలుగు అడుగులు వేయగానే అక్కడ దైవజ్ఞ శర్మగారి ఇల్లు కన్పించింది. చిన్న ఇల్లు, పాడికోసం పోషించుకుంటున్న పశువులు. గంపెడు సంసారం! తల చెడిన తల్లి, చెల్లెలు. వదిన.... ఆపదకూ అక్కరకూ సేకరించి పెట్టుకున్న వంట కట్టెలు.... ఇల్లంతా కిచాటుగా వుంటుంది. శిష్యుడి దైపు చూసి మనస్సులోని వెగటంతా వెలికి వచ్చేలా...

దోసెడు కొంపలో పసుల తొక్కిడి మంచము దూడ రేణమున్

పాసిన వంటకంబు పసి బాలుర శౌచము విస్తరాకులున్

మాసిన గుడ్డలున్ తలకు మాసిన ముండలు వంట కుండలున్

రాసెడు కట్టెలున్ తలపరాదు పురోహితునింటి కృత్యముల్

అన్నాడు ఆశువుగా

"గురువుగారూ ! ఒకసారి చెప్పారు

కాలకంధర ! ఈశాన ! గరళకంఠ !

విసము మెసవిన గలుగు నక్కసటవోవ

కొమ్మ మేడూరి గుమ్మ చకోరనేత్ర !

పనస తొన వంటి పెదవి చుంబనము సేయు

అలాగా ఈ పురోహితుడి ఇల్లూ, ఈ ఇంట్లో చూసిన పేడ పెంట. వంట చూసిన అసహ్యం అంతాపోయి, ఎదపొంగి పోయేలా మరో మంచి పద్యం సెలవివ్వండి. చెవుల తుప్పవదిలేలా—భావం గుప్పుమనేలా...." అని అడిగాడు చెన్నమరాజు.

శిష్యుడి మాటలు విని ఆటుచుశాడు కవిరాజు

తటిల్లత మెరసినట్లు యవ్వనం విరిసినట్లు ఆయన అంతరంగాన్ని తొందరించింది.

పంచారించిన నీ పయోధరము లాస్వాలింతునో, లేతబొ—

మ్మంచుం గెంజిగురాకు మోవిణిశిధాత్వర్థం బనుష్ఠిలతునో—

పంచాస్త్రో"పనిషత్ రహస్య పరమ బ్రహ్మస్వరూపంబు నీ

కాంచీదామ పదంబు ముట్టుదునా యోకర్ణాట తాటంకినీ....

"నమస్కారం కవివరా ! నేను రాజలక్ష్మిని మీరు రసికులు.... చేత పట్టినా, ణిశి అనేధాతువు యొక్క అర్థమైన చుంబనాన్ని నాకెంజిగురాకు పెదవిపై ముద్రించినా మన్మధ ఉపనిషత్తుల రహస్యాలు చెప్పే పరబ్రహ్మ స్వరూపమైననా మొలనూలి మొదటి మెట్టు ముట్టినా మీ ఈదాసి జన్మధన్యమే ! వారం చెప్పితే వేచివుంటా. నక్షత్రం చెపితే అక్షయ స్వాగతం ఏర్పాటు చేస్తా.... తిధి ప్రకటిస్తే ఆతిధ్యం కురియిస్తా....ఆపై అంజలి ఘటిస్తా...." అంది.

"తథాస్తు !" అన్నారు కవిశ్రేష్ఠులు మరో అడుగు ముందుకు వేసి

"ధన్యోస్మి" అంటూ దోయిలొగ్గిందామె
చెన్నమ రాజు గురువుగారి వెంట నడిచాడు.
"చెన్నా ! చూశావా !"
"ప్రభూ ! మీ కవిత సామాన్యమా !
పంపావిరూపాక్ష బహుజటా జూటికా
రగ్వధ ప్రసవ సౌరభ్యములకు
తుంగభద్రా సముత్తుంగ వీచీఘటా
గంభీరఘుమ ఘుమారంభములకు
కర్ణాటి కామినీ కర్ణహాటక రత్న
తాటంకయుగ ధాళధళ్యములకు
నిర్నిబంధ నిజంపమై వెనయు కవిత

తెలుగునను సంస్కృతంబున పలుకనేర్తు .... అంటూ ఆనాడు మీరు ముమ్మసుకవికి చెవులు నాదేలా చెప్పింది ఇంకానా చెవుల్లో గింగురు మంటూనే వుంది—" అన్నాడు.

ఆ మాటకు శ్రీనాధుడేమి అనలేదు
మరో రెండు గజాలు

పదారేళ్ళ చంద్రకాంత.... పరువాల మేలిపూత. సోయగాల పుంత.... సొగసుల పులకరింత నమస్కరించింది ఎదురై.

అగరుధూపాది వాపితాభ్యంతరంబు
మగువ ! నీ మన్మధచ్ఛత్ర మండపమ్ము
సర్వయోషి దసామాన్య సౌష్టవంబు

కాచుగావుత యోర్గంటి కటకవిటుల.... అంటూ ఆశీస్సులు వర్షించాడు. స్వస్తిక నమస్కారంతో నిలుచుందా బాలిక.

మరికొంత దూరం నడవగానే ఎక్కడినుంచో పాట వినిపించింది.

వీనుల విందులై తేనె సోన లెనయ
ముందు రాగమునకు జగన్మోహ నముగ

బాడునది జాలరి మిటారి ఈడు లేని
కాకలీ నాదమున నాడ గడుపు పాట —

అని 'విన్నావా చెన్నా ! ఎంత సొగసుగా పాడుతుందో -' అన్నాడు.

'చిత్తం - చిత్తజుడు మత్తిల్లేలా -'

"ఊఁ" అంటూ నాలుగడుగులు నడిచి అటు చూశాడు. తను వెళ్ళ దలచుకున్న ఆ ఇల్లూ —

ఆయన మనసులో చిన్నదిస్ఫురించింది చప్పున

అఱ గౌను, గుబ్బచన్నులు
మెఱు గుంగన్నులును గలుగు మెచ్చుల నవలా
కుఱు బోడ వేశ్య రత్నము
బటినోవగ విడిచి నట్టి బ్రహ్మకు జే జే -

అప్పటి నుండి మనసులో నాటి తెప్పలు పెడ్తోంది ఆ తిప్పులాడి, తనకు తీరక, రాపడానికి కుదురక, పూరక యిన్నాళ్ళు గడిచాయి — అనుకున్నాడు.

'గురువుగారూ'

జాణ తనము కలదు - సవరతనము కలదు, తెలివి కలదుమోవి తీరు కలదు, చేయలంతి తమకు చేకూరె నిప్పుడు - వెళ్ళ వలయు

యిన్నాళ్ళు చేసిన జాగు వోగయి బాగయ్యే లాగు వెళ్ళండి —
'భళా చెన్నమ రాజా !
మాఘ మాసంబు పులి వలె మలయు చుండె
బచ్చడంబేల ఉవిదయే వెచ్చ నిచ్చు
ముదిత చన్నులు పొగలేని ముర్మురములు
చలికి నొఱగొయ కేలుందు సైయనంగ !

అన్నాడు కందర్ప దర్పభంగంగా —

ముకుళిత హస్తుడై "కందర్ప శాస్త్రవేదులు ఇంతకు యింతింత చింత యేలా నెఱపన్ - సందేహింపకనడువుడు—" అన్నాడు.

తొందరించిన మదనుని సందడింపుతో సరభసంగానడిచాడు.

ఆసమయింలో ఆ ఆటవెలది చీపురు తీసుకుని బయటకు వచ్చింది.

ఆ రోవెలది - మన్మధుని ఆరో వెలది

పలికితే తేనియలొలికే - చురుకు చూపుల కొమ్మంచులు ఉలికి పడే కులుకుల కలికి.... కానీ ఆసమయం ఆవేశం....

రసిక సార్వభౌముని మనసుచివుక్కుమంది చప్పున వెనుదిరిగి....

'రా చెన్నా ! వెళ్లిపోదాం—'

'గురువర్యా—' తత్తర పాటుతో అన్నాడు

'అవును చెన్నా !'

అసలది భోగముదైతే

కుశల ప్రశ్నంబు వేసి కూర్చొమనదా ?

కసపూడ్చు కరకు ముండకు

రసి కతయన యేమి తెలియు రా ! రా ! చెన్నా—'అంటూ విసవిస నడిచాడు.

అవును—

శ్రీనాధుడు శృంగార రస శ్రీనాధుడు—

కవిసార్వభౌముడు రసిక సార్వభౌముడు—

కవిరాజు సరస కవిరాజు—

అంతేకాని రసహీనుడుకాడు.

—o—